
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
సోమవారం 2 డిసెంబర్ 2024



## సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తా
**-భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన పెరుగు ప్రసాద్..**

తల్లాడ, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):

ప్రజా సేవే పరమావధిగా ప్రతి శనివారం భోజనం సదుపాయం కల్పిస్తున్నట్లు తల్లాడబడలో మంగాపురం అడ్డ్రోడ్డు యాక్టర్ స్టూడియో అధినేత ప్రజా సేవకులు పెరుగు ప్రసాద్ అన్నారు. జిల్లాలో రోడ్ల వెంట తిరుగుతున్న యాచకులక పెరుగు ప్రసాద్ యాదవ్ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి శనివారం తన కారులో భోజన ప్యాకెట్లను ఉంచి రోడ్ల వెంట ప్రయాణించే యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించారు. తల్లాడ నుండి ఖమ్మం వరకు వెళ్లి ప్రధాన రహదారి వెంట ఉన్న బిచ్చగాళ్లకు వాటిని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో ప్రతి శనివారం యాచకులకు ఇలా భోజనం అందిస్తానని పేర్కొన్నారు. తాను ఆ ఒక్క రోజు ఉపవాసం ఉండి యాచకులందరికీ భోజనం అందించిన అనంతరం ఉపవాసం విడుస్తానని పేర్కొన్నారు. యాచకులు దేవుళ్ళతో సమానమని, మానవసేవే మాధవసేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.

# హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకం






**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి**
**-యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యం**
**-ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాను హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ %డ% లేప్రసీ) డా. డి.

రామరావు మాట్లాడుతూ,ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్.ఐ.వి. నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని శాఖలు కూడా తమ వంతు బాధ్యతగా హెచ్.ఐ.వి. పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యమని తెలిపారు.జిల్లా ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ,హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్ డా. జయ కుమార్ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సరైన సమయంలో సిబ్బందితో కలిసి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం డి.ఏ.పి.సి.యు. ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఏ.ఆర్.టి. ఖమ్మం, జనవాణి, జాగృతి, అప్పా ప్లస్, వై.ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్, సత్య సాయి సేవా సమితి స్వచ్ఛంద సంస్థ లకు అవార్డు లు ప్రధానం చేశారు. ర్యాలీ దారి పొడవునా పోలూరి రాము కళజాత బృందం ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ లో మమతా నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు, జాగృతి, జనవాణి, అప్పా ప్లస్, వై ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, ఆశ పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు జరగనున్న ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈరోజు మధిర మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మధిర పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంగా అమలు చేస్తున్న ప్రజాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జరిగే ఈ విజయోత్సవాలలో మనమందరం భాగస్వాములం కావాలని, డిసెంబరు 9 వరకు జరిగే విజయోత్సవాలను విజయవంతంగా ముగించాలని ఆకాంక్షించారు. ప్రజా విజయోత్సవంలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలుగా ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి ప్రథమ స్థానం: ఎన్ శిరీష, ఎం జె పి టి గర్ల్స్, మధిర ద్వితీయ స్థానం : డి కృష్ణ దీపిక, శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్ తెలుగు మీడియం విభాగం నుంచి ప్రథమ స్థానం : కే షైనీ సౌజన్య జి హెచ్ ఎస్ సిరిపురం ద్వితీయ స్థానం: జి వైష్ణవి, జడ్పీజీహెచ్ఎస్ మధిర, విజేతలకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, బాలికొన్నతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతిల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా విజయోత్సవ సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మధిర లోని రెడ్డి గార్డెన్స్ లో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి**

**-ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (డిసెంబర్ 2న) మధిరలోని రెడ్డి రెడ్డి గార్డెన్స్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొండగట్టు అంజన్నను వేములవాడ రాజన్నను దర్శించుకున్న సినీ హీరో శ్రీకాంత్

ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని, ఆదివారం ఉదయం ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్, దర్శకులు చంద్రకాంత్,నిర్మాత విజయ్, లు కొండగట్టు అంజన్నను దర్శించుకు న్నారు. ఈరోజు ఉదయం ఆలయా నికి చేరుకున్న శ్రీకాంత్‌కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి శ్రీకాంత్ ప్రత్యేకపూజలు చేశారు.పూజానంతరం వేదపం డితులు నటుడికి ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు వేములవాడ రాజన్నను శ్రీకాంత్ వేకువ జామునే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాంత్ కొండగట్టు రావాడంతో అతడిని చూడడానికి భక్తులు ఎగబడ్డారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ D.C.M.S చైర్మన్...

ప్రతినిధి ప్రజా జ్యోతి



ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని %వీ.ా.జ% తీన్మార్ మల్లన్న గారి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ %�ణ.జ.వీ.ా% చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ గారు కలిశారు. ఇచ్చిన మాట ప్రకారం బీసీకుల గణనకు ప్రభుత్వం సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు,గ్రామపంచాయతీ ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు ప్రకటించి బీసీ లకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.అలాగే ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ, పంటకు గిట్టుబాటు ధర,500? బోనస్, రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయాన్ని పండుగ చేయడమే లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగిస్తున్నందుకు రాష్ట్ర రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష తులసి అర్చన కార్యక్రమంలో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

ఆదివారం మధిర పట్టణంలో లడకబజార్ నందు వున్నా అయ్యప్ప స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మండల పూజ కార్యక్రమం లో భాగంగా లక్ష తులసి అర్చన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలోని మధిర పట్టణ మండల, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ కె బి ఆర్ గ్రౌండ్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ పునరుద్ధరణకు

**-సహకరించినవారికికృతజ్ఞతలు తెలియజేసిన ఎస్ కే బి ఆర్ వాకర్స్ అసోసియేషన్.**




ప్రజా జ్యోతి

మాచర్ల పట్టణంలో గల ఎస్ కె బి ఆర్ గ్రౌండ్, ఓపెన్ జిమ్, %ꢁ% చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధికి సహకరించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్(మాచర్ల బ్రాంచ్), డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, యేనుముల కేశవరెడ్డి, మార్కాపురం శ్రీనివాసరావు, ఆత్మకూరి అప్పారావు, కొలిశెట్టి నాగేశ్వరావు, ఇన్నారెడ్డి రైస్ మిల్, డా , %జఔనవశ్రీఖ%'%ం% డెంటల్ క్లినిక్ వారికి, మరియు దాతలకు, ఎస్ కె బి ఆర్ వాకర్స్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వర్కింగ్ కమిటీ సభ్యులైన కొలిశెట్టి నాగేశ్వరరావు (సెల్ నెంబర్...9866882924), బొడ్డు చెంచిరెడ్డి (9492848989), ఆత్మకూరి అప్పారావు, అరికట్ల కోటిరెడ్డి- పేరం శివారెడ్డి, కంభంపాటి ప్రవీణ్ కుమార్, నాగేండ్ల రాంబాబు, బి.వి. నారాయణరెడ్డి లకు ఎస్ కె బి ఆర్ వాకర్స్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రౌండ్ అభివృద్ధికి సహకరించదలచిన దాతలు, కమిటీ సభ్యులైన డాక్టర్. హరీష్ వీడేల (9440789776) వారిని సంప్రదించగలరు.

# 8వ డివిజన్ వైయస్సార్ కాలనీ లో టిడిపి సభ్యత్వ నమోదు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం కార్పొరేషన్ లోని ఎనిమిదవ డివిజన్ వైయస్సార్ కాలనీలో డివిజన్ నాయకురాలు మేకల సత్యవతి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై కార్యకర్తలందరూ అభిమానులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గతంలో రెండు లక్షల రూపాయలు ఉన్న ప్రమాద బీమా సౌకర్యాన్ని 2024 26 సంవత్సరానికి 5 లక్షల రూపాయ లకు పెంచడం జరిగింది అని అన్నారు ఈ సభ్యత్వ నమోదుకు ప్రజలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య పార్లమెంటు అడహాకు కమిటీ సభ్యులు వడ్డె%శీ%.విజయ్, ఖమ్మం నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు ఆర్ నాగాచారి సృజన తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం స్థానిక రామాలయం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి ఎంతో నిష్టతో, కఠినమైన నియమాలతో దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురు స్వామి బాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి దాదాపు 40 మంది అయ్యప్ప స్వాముల శబరి యాత్ర ప్రశాంతంగా జరగాలని, కోరుకుంటున్నట్లుగా తెలిపారు. తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాలను జాగ్రత్తగా గమనించి, అందరూ ఎట్టి పరిస్థితులలో కూడా అందరూఒకే చోట ఉండేటట్లుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దిండిగల శబరి నాథ్, అల్లిక బక్కయ్య గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కొనసాగిన ప్రజా పాలన విజయోత్సవ 2కె రన్

**-జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి**
**-సర్దార్ పటేల్ స్టేడియం నుండి జెడ్పీ సెంటర్ వరకు 2కె రన్ నిర్వహణ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ప్రజాపాలన విజయోత్సవ 2కె రన్ నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం సర్దార్ పటేల్ స్టేడియం నుండి నిర్వహించిన 2కె రన్ ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు కలిసి జిల్లా పరిషత్ సెంటర్ వరకు 2కె రన్ ను ఉత్సాహంగా కొనసాగించారు. యువత, ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా అవగాహన కల్పిస్తూ 2కె రన్ నిర్వహించడం జరిగిందని, నిత్యం తమ దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిడులకు గురి అవుతూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో సమస్యలు ఎదురౌతున్నాయని ఎల్లప్పుడూ ధృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య వ్యాయామాలు, ఆహార నియమాలు పాటించి వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, ఉద్యోగులు, క్రీడాకారులు, పోలీసు, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల పై బీఆర్ఎస్ ది కపట ప్రేమ

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గురుకులాల పై బీ ఆర్ ఎస్ చూపిస్తుంది కపట ప్రేమ మాత్రమే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఎద్దేవా చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వంకెడ్ మండలం ఆశ్రమ పాఠశాలలో చిన్నారి మరణించడం చాలా బాధాకరం వారి మరణం పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. గురుకులాలపై బీఆర్ఎస్ ది ధృతరాష్ట ప్రేమనే. అంటే అది ముమ్మాటికి గుడ్డి ప్రేమనే తెరాస నాయకులు శవాలపై రాజకీయాలు చేస్తున్నారు గురుకుల పాఠశాల నందు ఒక విద్యార్థిని ఫుడ్ పాయిజన్ ద్వారా మరణించింది సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం జరిగింది.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యే అక్కడ జరిగిన విషయంపై పర్యవేక్షణ చేస్తూ ఇంకోసారి అలాంటి తప్పు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ వారికి అన్ని విధాలుగా తోడు ఉంటున్న ఈ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు వారి ప్రభుత్వం కోల్పోయిన దగ్గర్నుంచి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు వారికి ఆనాడు చిత్తశుద్ధి ఉంటే ఈనాడు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేవి గతంలోని మీ పార్టీలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు గురుకులాల సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు నియమించిన కాంట్రాక్టర్లు సోమరిపోతు అధికారులు నిర్లక్ష్యం ద్వారా ఈరోజు ఘటన జరిగిందిదాన్ని సరిదిద్దుకొనిమా ప్రభుత్వ ముందుకు



నడుస్తుంది ఎన్నో తప్పులు చేసిన మీ గత ప్రభుత్వం ఈరోజు తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందని తెలియజేస్తున్నాను. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేపర్ లీకేజిలు నిరుద్యోగుల బలిదానాలు చూశామనీ కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని అన్నారు. మా ప్రభుత్వంపై మా మంత్రి మండలి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చేతులు ముడుచుకొని కూర్చోరని మీకు తగిన బుద్ధి చెప్పడానికి మేము ఎప్పుడు సిద్ధంగానే ఉన్నామని మీ వక్రబుద్ధిని మానుకొని అసలైన ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకురండి లేనియెడల బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని హెచ్చరించినారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**- జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు.**

కారేపల్లి,డిసెంబర్ 1,ప్రజా జ్యోతి:



మున్నూరు కాపు కులస్తులంతా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన వేడుకను ఇల్లందు ఖమ్మం-ప్రధానా రహదారి పక్కన గల మామిడి తోటలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగాహాజరైమాట్లాడుతూ..కాపులురాజకీయంగా,ఆర్థికంగాఎదగాలనిఆకాంక్షించారు.అందరంసంఘటితంగాఉండిఏదైనాసాధించవచ్చునని, ఐక్యమత్యంతో మెలిగి మన హక్కులు, సమస్యల సాధన కోసం ముందుకు సాగి మున్నూరు కాపు బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వన మహోత్సవ వేడుకలో చిన్న, పెద్దలు, మహిళలు ఆటా, పాటలతో రోజంతా సరదాగా గడిపారు. ఆట పాటల్లో గెలుపొందినవారికిబహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, జిల్లా నాయకులు కనీశెట్టి నరసయ్య, పగడాల మంజుల, నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లారావు, హనుమకొండ రమేష్, వై ప్రకాష్, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరావు, నూకల శ్రీదర్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకం








**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి**

**-యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యం**

**-ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లాను హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ & లేప్రసీ) డా. డి. రామరావు మాట్లాడుతూ,ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్.ఐ.వి. నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని శాఖలు కూడా తమ వంతు బాధ్యతగా హెచ్.ఐ.వి. పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యమని తెలిపారు.జిల్లా ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ,హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్ డా. జయ కుమార్ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సరైన సమయంలో సిబ్బందితో కలిసి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం డి.ఏ.పి.సి.యు. ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఏ.ఆర్.టి. ఖమ్మం, జనవాణి, జాగృతి, అప్సా ప్లస్, వై.ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్, సత్య సాయి సేవా సమితి స్వచ్ఛంద సంస్థ లకు అవార్డు లు ప్రధానం చేశారు. ర్యాలీ దారి పొడవునా పోలూరి రాము కళజాత బృందం ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ లో మమతా నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు, జాగృతి, జనవాణి, అప్సా ప్లస్, వై ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, ఆశ పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి డిసెంబర్01 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని కిస్టారం మహాలక్ష్మి క్యాంప్ వద్ద తెల్లవారుజామున గుర్తు తెలియని లారీ ఢీకొని ఊకే యశ్వంత్ మృతిచెందగా, ప్రదీప్, విహిత కు తీవ్ర గాయాలు అయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా,విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. గాయాలు అయిన వారికి అండగా ఉంటాను,అధైర్య పడకండి అని ఓదార్పునిచ్చారు. మృతి చెందిన చిన్నారి పట్ల సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.

# రైతు అభివృద్దే ప్రధాన ధ్యేయం ఏఎంసి దోమా



**సత్తుపల్లి డిసెంబర్01 ప్రజా జ్యోతి.**

రైతు అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు అన్నారు.ఆదివారం వేంసూర్ మండల పరిధిలోని రామన్నపాలెం లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆరుగాలం పండించిన పంట కు సరైన మద్దతు ధర లభించకపోతే,రైతు నష్టాలు పాలై అభివృద్ధి దశకు చేరుకోడు అని,ఆ ఉద్దేశంతోటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో,సన్నధాన్యానికి బస్తాకు మద్దతు ధరతో పాటు బోనస్ రు.. 500 రూపాయలను ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే ఎన్నో సంక్షేమ పథకాలు లబ్ధిదారునికి అందుతున్నాయి ,అంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలు అభివృద్ధి చెందవచ్చు అని రాష్ట్రంలో ప్రజలందరూ అభివృద్ధి పథంలో ఉండాలని,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఏవో,ఏపిఎం మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని లారీ ఢీకొని ఐదేళ్ల బాలుడు మృతి





**- ప్రమాదంలో పాప కు, మరో వ్యక్తి కి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు**

**-రెండు కుటుంబాలు స్నేహితులు తో దైవదర్శనానికి వెళుతున్న తరుణంలో ప్రమాదం**

**సత్తుపల్లి డిసెంబర్01 ప్రజా జ్యోతి.**

గుర్తుతెలియని వాహనం లారీ ఢీ కొని బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా,తీవ్ర గాయాలతో ఓ పాప, ఓ వ్యక్తి గాయపడిన సంఘటన సత్తుపల్లి శివారు లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది, కుటుంబ సభ్యులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సత్తుపల్లి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన ఊకె రాజు, స్వరూప దంపతుల కుమారులు ఊకే,దీక్షిత్, యశ్వంత్, తో కలిసి రాజు స్నేహితుడు రాజమండ్రి కి చెందిన ప్రసాద్ దంపతులు, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మరో స్నేహితుడు,ప్రదీప్,కలిసి సింగరేణి జెవిఆర్ ఓసి మహాలక్ష్మి క్యాంప్ నందు రోటర్ ఆపరేటర్ల గా పనిచేస్తున్నారు, వీరు ముగ్గురు స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెళ్లాలని నిర్ణయించుకొని, సత్తుపల్లి మండలం జగన్నాథపురం నుంచి ఆదివారము తెల్లవారుజామున బయలు దేరి మార్గ మధ్యం లో సత్తుపల్లి శివారు,మహాలక్ష్మి క్యాంపు కార్యాలయం సమీపంలో ముగ్గురు స్నేహితులు కుటుంబ సభ్యుల తో కలిసి,రోడ్డు పక్కన నిలిచి ఉండగా ఖమ్మం నుంచి రాజమండ్రి వైపు వెళుతున్న గుర్తు తెలియని లారీ వెనుక నుంచి ఢీకొనడంతో ఊకే ప్రసాద్ కుమారుడు, యశ్వంత్ (4) అక్కడికక్కడే మృతి చెందగా, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రదీప్ ఖండూరి, కాలికి తీవ్ర గాయం కాగా, రాజమండ్రి కి చెందిన ప్రసాద్, కుమార్తె నిఖిత కు తీవ్ర గాయాలు కావడంతో,సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించి చికిత్స అందిస్తున్నారు, ఈ ప్రమాదం సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మంలో ఘనంగా రజక వనమహోత్సవం

**-వేలాదిగా తరలి వచ్చిన రజకులు**
**-ఐకమత్యంతో ముందుకు సాగుదాం**
**-ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య , జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని గుడికందుల జ్యోతి,**
**-తుపాకుల ఎలగొండ స్వామి ,పంతంగి వెంకటేశ్వర్లు**





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం లోని గొల్లగూడెం చెరుకూరి తోటలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో రజకవన సమారాధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. తొలుత రజకుల ఆరాధ్యదైవం మాడెలయ్య స్వామీకి పూజలు చేశారు. అనంతరం పోరాటాయోధురాలు చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ వనసమారాధన కార్యక్రమంలో 10 వేలమంది రజకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ రజకులు సామాజికాంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. రజకుల కోసం ఖమ్మంలో భవనం ఏర్పాటు చేసుకోవాలని, దాని సంబంధించి తాను సహకరిస్తానని తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు నిధులతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని తాను అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి మాట్లాడుతూ రజకులు అంటేనే వెనకబడిన జాతీ అని అన్నారు. సమాజంలో ఎస్సీ ఎస్టీలకు ఏదైతే ప్రాధాన్యతుందో అదే ప్రాథమిక తమకి కూడా ఉందని, ఎస్సీ ఎస్టీలకు అట్రాసిటీ ఉందని, మనకు సంబంధించి ఎటువంటి చట్టాలు లేవని అన్నారు చాకలమ్మ రాలేదా అని అన్న కూడా మనం తలదించుకొని వెళ్తున్నామని అలాంటి పేర్లతో ఎందుకు పిలుస్తున్నారని అనలేకపోతున్నామని పెద్దలందరూ గమనించి ఇటీవల ఖమ్మం వచ్చిన బీసీ కమిషన్కు వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు ఐక్యంగా ఉండాలని, సమాజంలో రజకులను వివక్షకు గాని వెలివేతగాని గురి చేస్తే అందరం సంఘటనంగా ఎదుర్కోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కునికి పుచ్చుకొని ఎప్పటికీ కూడా పోరాట స్ఫూర్తి రావడంలేదని ఆమె ముసలితనంలో కూడా పోరాటస్ఫూర్తిని కనబరిచిందని మనం అందరం కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మన జాతి కోసం పోరాడాలని అన్నారు. మనలో ఐక్యత లేదని కనిపిస్తుంది దయచేసి అందరం ఐక్యంగా ఉండాలని కోరారు మన వెనుకబాడుతనానికి ప్రధానమైన కారణం చదవని అందరం చదువుకోవాలని అన్నారు. చదువుకుంటేనే ఆర్థికంగా కూడా నిలవగలమని అన్నారు. రాజకీయంగా కూడా తాము వెనకబడి ఉన్నామని కుటుంబం నుంచి ప్రతి ఒక్కరు కూడా చదువుకునే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వం అందించే పథకాలను సంయోగం చేసుకొని ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం బీసీలకు గురుకుల ఏర్పాటు చేసిందని గురుకులాల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఇప్పటికైనా అందరూ ఐక్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజక సంఘం నాయకులు,ముదిగొండ సోసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి మాట్లాడుతూ రజకులు ఐకమత్యం తో ముందుకు సాగాలని ఆయన అన్నారు. రజక సంఘం నాయకులు ,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని రజకుటం మాతో నా కృత కుటుంబాలు వ్యాపార కుటుంబాలు ఉద్యోగ కుటుంబాలు అన్ని కూడా ఒక వేదికపై జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు మనం ఇంకా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇంత భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించినందుకు నిర్వహణ కమిటీని అభినందించారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రజకుల కార్తీక వన సమారాధన గౌరవ సలహాదారులు తంగెళ్ళపల్లి శ్రీనివాస్, కమిటీ జిల్లా అధ్యక్షులు కణతాల నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంద్రాతి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పంతంగి రవికుమార్, వట్టి కోట దర్గయ్య, మణిగ కోటేశ్వరరావు, చట్టు మంగ, రేగముడి రామకృష్ణ, కొత్తపల్లి పుష్ప, కొలిపాక వెంకట్, గుడి కందుల వెంకన్న, పగిళ్ల బుచ్చిబాబు, కొండపల్లి రాంబాబు, తుపాకుల మధు, సుంకేసుల వెంకటేశ్వర్లు ,నేరెళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తా

**-భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన పెరుగు ప్రసాద్..**








తల్లాడ, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):

ప్రజా సేవే పరమావధిగా ప్రతి శనివారం భోజనం సదుపాయం కల్పిస్తున్నట్లు తల్లాడబడలో మంగాపురం అడ్రోడ్డు యాక్టర్ స్టూడియో అధినేత ప్రజా సేవకులు పెరుగు ప్రసాద్ అన్నారు. జిల్లాలో రోడ్ల వెంట తిరుగుతున్న యాచకులక పెరుగు ప్రసాద్ యాదవ్ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి శనివారం తన కారులో భోజన ప్యాకెట్లను ఉంచి రోడ్ల వెంట ప్రయాణించే యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించారు. తల్లాడ నుండి ఖమ్మం వరకు వెళ్లి ప్రధాన రహదారి వెంట ఉన్న బిచ్చగాళ్లకు వాటిని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో ప్రతి శనివారం యాచకులకు ఇలా భోజనం అందిస్తానని పేర్కొన్నారు. తాను ఆ ఒక్క రోజు ఉపవాసం ఉండి యాచకులందరికీ భోజనం అందించిన అనంతరం ఉపవాసం విడుస్తానని పేర్కొన్నారు. యాచకులు దేవుళ్ళతో సమానమని, మానవసేవే మాధవసేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.

## వైభవంగా అర్చక సంఘం వన సమారాధన




కల్లూరు డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):

ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం ఆద్వర్యం లో కార్తీక వన సమారాధన ను కల్లూరు మండలంలో డాక్టర్ సోమలింగ రెడ్డి మామిడి తోట లో అత్యంత వైభవంగా నిర్వహించటం జరిగింది.కల్లూరు మండల అర్చకుల సౌజన్యంతో నిర్వహించిన వన సమారాధన కు జిల్లా నలుమూలల నుండి సుమారు 250 మంది అర్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయ వంతం చేశారు.ఈ సందర్భంగా కార్తీక దామోదర్ పూజ,రుద్రాభిషేకం,పమ్మి రవి బృందంచే జానపద కళాకారులు ఆటపాటలు నిర్వహించి వచ్చిన అతిథులకు కమ్మని విందు భోజనం ఏర్పాటు చేయటం జరిగింది.అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవజ్జుల ప్రసాద్ శర్మ ని రాష్ట్ర సంఘం మహిళా అధ్యక్షురాలు విశాలాక్షి ని జిల్లా సంఘం ఘనంగా సన్మానించింది.కార్యక్రమ నిర్వాహకులు కల్లూరు మండల డి డిఎన్ అధ్యక్షులు ఇంగువ పూర్ణా నంద శర్మ జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శి లు మునగలేటి రమేష్ శర్మ మరింగంటి భార్గవ చార్యులు ని సన్మానించారు.ఈ సందర్భంగా విచ్చేసిన వివిధ మండల సంఘం బాద్యులని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని కల్లూరు మండల అర్చకులు ఇంగువ పూర్ణానంద శర్మ ,అమ్మనమంచి కృష్ణ మోహన శర్మ ,ఎన్ సిహెచ్ క్రిష్ణ , కోసమసింహం నరేంద్ర భైరవభట్ల నాగేంద్ర ఇతర మండల సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా ఆర్టీసీలో వనభోజనాలు

**- ఆటపాటలతో అలరించిన ఆర్టీసీ ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబాలు.**



సత్తుపల్లి డిసెంబర్01 ప్రజా జ్యోతి .

ఆర్టీసీ డిపోలో ఆదివారం ఆర్టీసీ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో వనభోజనాల కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం కార్తీకమాసం సందర్భంగా కార్మికులు ఆటవిడుపు కోసం ఉద్యోగుల పాటు వారి సతీమణి లను సైతం వనభోజనాల కార్యక్రమాలు పాల్గొని విధంగా ప్రోత్సహించడంతో సోమవారము సత్తుపల్లి డిపోలో సందడి సందడిగా డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి గారి ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం సాగింది. మహిళలకు, పురుషులకు వేరువేరుగా ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు లెమన్ స్పూన్, బెలూన్ ఫిల్లింగ్, కుర్చీ ఆట లు ఆడించి గెలుపొందిన వారికి బహుమతులు బహుకరించారు. అదేవిధంగా పురుషులకు కబడ్డీ, రన్నింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు బహుకరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ నిత్యం, ప్రజలతో,మమేకమై విధులలో బిజీగా ఉండే కార్మికుల ఆటవిడుపు కోసం వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్మికులందరూ చాలా సంతోషకరంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటల పోటీలలో పాల్గొని వనభోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# దయన్న మీకు ధన్యవాదాలు

**– కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

**పాలేరు డిసెంబర్ 1 ప్రజా జ్యోతి**



కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచెర్వు గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి కి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం, కూసుమంచి క్యాంఫ్ కార్యాలయంకు వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. జీళ్ళచెరువు గ్రామంలో వరిపంట దిగుబడి అధికంగా రావడంతో కొనుగోలు కేంద్రం అవసరమని భావించి తుంబూరు దయాకర్ రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో మాట్లాడగా కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి కోనుగోలు కేంద్రాన్ని మంజూరు చేశారని, అందుకు గాను జీళ్లచెరువు గ్రామంలో ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాని ఏర్పాటు చేసినందుకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అలాగే తుంబూరు దయాకర్ రెడ్డికి, భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులదరు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని, నాయకులు, కార్యకర్తలు పూర్తి బాధ్యత తీసుకుని అధికారులకు సహాకరించాలని కోరారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చొరవ తీసుకోవాలని కోరారు. మ్యాచర్ వచ్చిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు చేయాలని, నాయకులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి. పుల్లయ్య, కాసాని వెంకన్న, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, యువజన నాయకులు గోపి సింహాద్రి, బాలబోయిన శ్రీనివాస్, నాయకులు కత్తి శ్యామ్, మొక్క రాము, అంబాల రామనాధం, గోపి రవి, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, కత్తి మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## మాలల సింహ గర్జనకు ఉప్పెనలాగా తరలి వచ్చిన మాలలు

**-తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఐక్యతను చాటి చెప్పిన మాలలు**

**- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి భారీగా తరలిన మాలలు**

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి :**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 'మాలల సింహ గర్జన' సభకు లక్షలాదిగా తర లివచ్చి విజయవంతం చెయ్యడం జరిగింది ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఖమ్మం జిల్లామాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, జమ్మి జైపాల్, పేరం మల్లయ్య పిలుపు మేరకు ఆదివారం ఆయన హలో మాల చలోహైదరాబాద్ తిరుమలయపాలెం, బీరోలు తో పాటు పలు గ్రామాల ప్రజలు భారీగా తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల పాలెం మండల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీ కరణ చేయడానికి వీల్లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెబుతుండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసి, ఎస్సీలను రాజ్యాధికారానికి శాశ్వతంగా దూరం చేసేందుకు కుట్రలు పన్నుతు న్నాయని అన్నారు. ఎస్సీ వర్గీ కరణ వల్ల మాలల అస్తిత్వానికి భంగం కలుగుతుందన్నారు. భవిష్యత్ తరాల కోసం మాలలంతా ఐక్యంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమబాట పట్టాలని పిలుపు నిచ్చారు. లేనిపక్షం లో భవిష్యత్ తరాల మాల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాలల సింహగర్జన సభకు ప్రతి మాల కుటుంబం నుంచి ఇంటికి ఇద్దరు చొప్పున ఉప్పెనలా తరలి వచ్చారు రాష్ట్రంలో మాలలు తక్కువ లేరన్న నగ్నసత్యాన్ని ప్రపంచానికి చాటాలని పిలుపు నిచ్చారు. తన స్వార్ధ ప్రయోజ నాల కోసం మంద కృష్ణ.... మను వాదులకు మాదిగ జాతిని తాకట్టు పెట్టారని ధ్వజ మెత్తారు. ఎస్సీలు భవిష్యత్లో ఇంకెప్పుడూ రాజ్యాధికారంలోకి రాకుండా మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టారని ఆరోపించారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వ నిర్వహించిన మాలల సింహగర్జన సభలో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల తో పాటు ప్రతి గ్రామం, ప్రతి పల్లె, పంచాయితీ నుండి ప్రతి కుటుంబంలో ఇద్దరు చొప్పున తరలివచ్చి మాలల శక్తిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ కొప్పు అశోక్, జమ్మి జైపాల్, పేరం మల్లయ్య, మండల మాలలు తదితరులు పాల్గొన్నారు.








## ఎయిడ్స్ పై అపోహాలు వద్దు,అవగాహన కల్గి ఉండాలి

**– డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్**










**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**

మధిర పట్టణంలో తెలుగు తల్లి విగ్రహం, ఎన్టీఆర్ బొమ్మ వద్ద ఉన్న వివిధ టాపీ కార్మికులు (అడ్డా కూలీలకు) టాపీ మేస్త్రిలకు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ తరపున ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళా వతి భాయ్, జిల్లా ఎయిడ్స్ లెప్రసి పోగ్రామ్ అధికారి డాక్టర్ రామారావు ఆదేశాల మేరకు మండల పీహెచ్ సి దెందుకురు పీహెచ్ సి మాటూరు పేట వైద్య సిబ్బంది డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్, డాక్టర్ వీర బాబు ఆధ్వర్యంలో మధిర ఎన్ జి ఓ సంస్థ కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ వి.అనూష, మధిర గవర్నమెంట్ హాస్పిటల్ హెచ్ఐవి /ఎయిడ్స్ టెస్టింగ్ %ః%కౌన్సిలింగ్ సెంటర్ (ఐ సి టి సి )సిబ్బంది సంయుక్తంగా ప్రపంచం ఎయిడ్స్ దినం పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఎయిడ్స్ వ్యాది దానిపై అపోహలు మొదలగు విషయాలు సంపూర్ణ%శీ%గా ప్రజలకు వివరించారు. ఈ సందర్బంగా డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ మాట్లాడు తూ ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాది పై అవగాహన కలిగి ఉండి దానిపై ఉన్న అపోహలు మనసులో తొలిగించు కోవాలి అని అన్నారు. కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ అనూష చే ముద్రించిన మూడువేల హెచ్ఐవి /ఎయిడ్స్ అవగాహన కరపత్రికలను మధిర టౌన్ లో జన సమూహ ప్రాంత%శీ%లో ఆటో, ట్రక్ డ్రైవర్ లకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో పీహెచ్ సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు, ప్రముఖ సామాజిక సేవా కుడు మధిర ఆశ మిత్ర, ఆరోగ్య పరి వేక్ష కు లు లంకా కొంద య్య, ఐసీటీసీ సిబ్బంది,ఎల్ టి శ్రీనివాస్ మరియు ఐసీటీసీ స్టాఫ్ నర్సు రత్న. వాలంటీర్లు పుల్లా రెడ్డి,సత్యనారాయణ,గోపి. వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు, పుదుచ్చేరిలో భారీ వర్షాలు

తమిళనాడులో మూడు జిల్లాలకు రెడ్ అలెర్ట్
తిరువణ్ణామలై, విలుపురం,కళ్లకురిచ్చిలో రెడ్ అలెర్ట్
మూడు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు
తమిళనాడులో ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్
ఇంకా నీటిలోనే పుదుచ్చేరిలోని కాలనీలు
సహాయక చర్యలు వేగవంతం చేసిన అధికారులు

# సంధ్య” కు ఉత్తమ “సేవా “ అవార్డు

**-బాధితులకు సంపూర్ణ సేవలు అందిస్తూన్నందుకు గుర్తింపు**






మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

విధినిర్వహణలో అంకిత భావం, రోగుల పట్ల సహృదయం, ఎదుటి వారికీ సహాయం చేయాలి అనే దృఢ సంకల్ప%అందుకే ఈ రోజు ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ తరపున ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో మధిర గవర్నమెంట్ హాస్పిటల్ లో పి పి యూనిట్ లో సంపూర్ణ వైద్య సేవలు అందిస్తూన్న సీనియర్ ఎ యెన్ ఎమ్ పంతంగి సంధ్యకు ఆదివారం ఉదయం ఖమ్మం జిల్లా ప్రధాన ఎస్ ఆర్ బి జీ ఎన్ ఆర్ కళాశాలలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీ ముగింపు సభ కార్యక్రమంలో స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారిణి డాక్టర్ బాణోత్ కళా వతి భాయ్ చేతులు మీదుగా జిల్లా ఎయిడ్స్ లెప్రసి పోగ్రామ్ అదికారి డాక్టర్ రామారావు మాజీ జెడి డాక్టర్ జయ కుమార్ ఇతర వైద్య అధికారులు వివిధ హెూదా ల్లో వున్న వారి సమక్షంలో సంధ్యకు అవార్డు అందజేసినారు. గత 28సంవత్సరాల నుండి పీహెచ్ సి బనిగండ్లపాడు, పీహెచ్ సి మాటూరుపేట పీహెచ్ సి దెందుకూరులో పనిచేసి ప్రజలు, ప్రజాప్రతినిధులతో మండల అధికారులతో భేష్ అనిపిస్తూ ఒక వైపు వృత్తిధర్మం పాటిస్తూ మరో వైపు గతంలో జిల్లా ఎయిడ్స్ రిసోర్స్ గ్రూప్ పర్సన్ వైద్యశాఖ తరపున తర్ఫీదు పొంది తన భర్త చేసే ఆశ బాధితులసేవలో తన వంతుగా పాలు పంచుకుంటూ, గతంలో కోవిడ్ వారియర్ గా మంచి గుర్తింపు పొంది మధిర సేవా సమితి లో ఉత్తమ ఎఎన్ఎమ్ గా అవార్డు పొందినారు. ఇలా అనేక ఆరోగ్య సేవలు సామాజిక సేవలు చేస్తూన్న సంధ్యకు ఆదివారం అవార్డు రావటం పట్ల మధిర ప్రాంత ప్రముఖులు అనేకులు సంధ్యకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా అసిస్టెంట్ మాస్ మీడియా అధికారి సాంబ శివారెడ్డి పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పై కేసు నమోదు

-బద్వేల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోపాలస్వామిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు..
- తమ భూములు గోపాల స్వామి అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసి..న మేడిమాల సుశీల
- చెన్నంపల్లిలోని డీకేటీ భూములను ఆధార్ కార్డు ట్యాంపరింగ్ తో తన పేరుపై రిజిస్టర్ చేసుకున్నాడనీ బాధితురాలు ఫిర్యాదు..
-మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోపాలస్వామి, సబ్ రిజిస్టర్ రామలక్ష్మమ్మతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు..

# మధిరలో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు జరగనున్న ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈరోజు మధిర మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మధిర పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంగా అమలు చేస్తున్న ప్రజాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జరిగే ఈ విజయోత్సవాలలో మనమందరం భాగస్వాములం కావాలని, డిసెంబరు 9 వరకు జరిగే విజయోత్సవాలను విజయవంతంగా ముగించాలని ఆకాంక్షించారు. ప్రజా విజయోత్సవంలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలుగా ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి ప్రథమ స్థానం: ఎన్ శిరీష, ఎం జె పి టి గర్ల్స్, మధిర ద్వితీయ స్థానం : డి కృష్ణ దీపిక, శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్ తెలుగు మీడియం విభాగం నుంచి ప్రథమ స్థానం : కే షైనీ సౌజన్య జి హెచ్ ఎస్ సిరిపురం ద్వితీయ స్థానం: జి వైష్ణవి, జడ్పీజీహెచ్ఎస్ మధిర, విజేతలకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, బాలికొన్నతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతిల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా విజయోత్సవ సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మధిర లోని రెడ్డి గార్డెన్స్ లో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి**
**-ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (డిసెంబర్ 2న) మధిరలోని రెడ్డి రెడ్డి గార్డెన్స్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





# ఈనెల 5న విజయోత్సవ సభను విజయవంతం చేయండి...ఎంఎల్ఏ మట్టా

**-మంత్రి తుమ్మలచే బుగ్గపాడు మేగా ఫుడ్ పార్క్ ప్రారంభం.**

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాలకు పోటీ చేయడానికి గుబులు పుట్టాలి.**





**సత్తుపల్లి డిసెంబర్01 ప్రజా జ్యోతి.**

ప్రజా పాలన,ప్రజా బహిరంగ సభ భారీ ర్యాలీని నిర్వహించేందుకు ఈనెల 5వ తారీఖున గురువారం, మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో మెగా ఫుడ్ పార్క్ లో,ఈ విజయోత్సవ సభలు విజయవంతం చేసేందుకు మధ్యాహ్నం 03:00 గంటలకు ఏర్పాటు చేస్తున్నామని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం సత్తుపల్లి, పెనుబల్లి,వేంసూర్ మండల ముఖ్య కార్యకర్తలతో స్థానిక క్యాంప్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేయలేని పనిని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోపే చేసి చూపించింది, కనుక విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు దొరల పాలన వద్దని,ప్రజా పాలన కావాలని నియోజకవర్గంలో, అందరూ మీ ఆడబిడ్డగా, నన్ను గెలిపించుకున్నారు, కాబట్టి మేము మీ కోసమే పని చేస్తామని అన్నారు. ఏడాది తిరగక ముందే ,ఎంత ప్రగతి సాధించాము అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మెగా ఫుడ్ పార్క్ ఎన్నో కంపెనీలు తీసుకొచ్చి, స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా పోరాటం చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటి మినిస్టర్ దుగ్గిర శ్రీధర్ బాబు వారి చేతుల మీదుగా ఫుడ్ పార్క్ ను ప్రారంభిస్తామన్నారు. స్థానిక సింగరేణి సంస్థ గురించి, అసెంబ్లీలో మాట్లాడి స్థానికులకు ఉద్యోగాలు కావాలని పోరాటం చేస్తే 80% స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చినాము అన్నారు. ఫుడ్ పార్కులో కూడా ఎక్కువ కంపెనీలు వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని ఆమె తెలిపారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ఎన్నో విజయాలు సాధించిందని రైతుల2 లక్షల రుణమాఫీ,500 రూపాయలు బోనస్ డ్రైనేజీలు,సిసి రోడ్లు,హాస్టల్ కాస్మోటిక్ చార్జీల పెంపు, డైట్ చార్జీల పెంపు, మెగా డీఎస్సీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,డ్వాక్రా మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్,వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకి గ్యాస్, ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు చేస్తుంటే, ప్రతిపక్షాలు హేళన చేస్తున్నారని, ఇంత అభివృద్ధి వారి కళ్ళకు ఎందుకు కనపడటం లేదని, వాళ్ళ హేళన మాటలను తిప్పి కొట్టాలని,ప్రతి ఒక్కరు అభివృద్ధి వారికి వివరించి చెప్పండి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుతోటి 54 వేల కోట్లు రుణాలను రైతులకు మాఫీ చేస్తే, బట్టి ఆర్థిక క్రమశిక్షణ,పొంగులేటి తోడ్పాటు,తుమ్మల గారి సూచనల తోటి రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళుతుందని అన్నారు. మేము ఒక్క జీతానికి ఇద్దరం పని చేస్తుంటే,ఓర్వలేదు టిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు,విష ప్రచారాలు చేస్తున్నారని, మేము కష్టపడేది చూడటం లేదని, అపనిందలు తిప్పి కొట్టి, మేమున్నది ప్రజల కోసం,ఎవరు ఏమనుకున్నా ప్రజలు మమ్మల్ని గెలిపించుకున్నారు,కాబట్టి కచ్చితంగా వారి కోసమే మా జీవితాంతం పని చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాల గుండెల్లో దడ పుట్టాలని,ఆ విధంగా గ్రామాల్లో ప్రతి ఒక్కరు పనిచేయాలని, గెలుపు దిశగా పనిచేసి మంత్రులకు విజయం అనే బహుమతిని అందజేయాలని కోరారు. నియోజకవర్గంలో 15 నుంచి 20 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ పనులకు గ్రాంట్ వచ్చిందని, గ్రామాల్లో ఏమేమి పనులు చేసుకోవాలో ఒక అవగాహనకు వచ్చి,ఈ నెల 15వ తారీకు లోపు పనులు ప్రారంభించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,రఫీ, కొప్పుల నరేందర్ రెడ్డి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,వంగరి రాకేష్, గండ్ర విజయసారధి రెడ్డి, తోట సుజల రాణి,కంటే నాగలక్ష్మి,గఫార్,డి ఎన్ చారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మట్టా యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష తులసి అర్చన కార్యక్రమంలో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క

**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**

ఆదివారం మధిర పట్టణంలో లడకబజార్ నందు వున్నా అయ్యప్ప స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మండల పూజ కార్యక్రమం లో భాగంగా లక్ష తులసి అర్చన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాలోని మధిర పట్టణ మండల, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఆర్ ఎస్ ప్రవీణ్ కుట్రపూరిత ఆరోపణలు**

**- డైట్ చార్జీల పెంపుతో విద్యార్థుల్లో ఆనందం**

**- ఏం జే పి గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే**



**దామెర, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):**

గురుకులాల్లో పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం దామెర మండలం ఊరుగొండ శివారులోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు కొనసాగుతున్న ఎంజెపి (పెద్దాపూర్ బాలికల) పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, వాష్ ఏరియా లను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో దుర్వాసన వస్తుండటంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కూరగాయలు ఎన్ని రోజులకు ఒకసారి పంపిణి చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చేతులు కడుక్కునే చోట బురదగా ఉండటంతో సిబ్బందిని మందలించారు. బాలికలతో కలిసి భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, విద్యార్థులను పట్టించుకోలేదన్నారు. డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులు ఏంతో ఆనందంగా ఉన్నారన్నారు. గురుకులాలనే ఇంటిగా భావిస్తూ పిల్లలు ఎంతో చక్కగా చదువుతుంటే.. ఆర్ఎస్ ప్రవీణ్ కుట్ర పూరిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే విద్యార్థుల విషయంలో కుట్ర పూరితంగా మాట్లాడటం సరి కాదన్నారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలకు పెద్ద పీట వేస్తుందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. గురుకుల పాఠశాలకు అవసరమున్న మౌలిక సదుపాల ఏర్పాటుకు తాను ముఖ్యమంత్రి తో మాట్లాడి అవసరమైన నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. పెద్దపూర్ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణ ఏర్పాటుకు స్థల పరిశీలన చేయడం జరిగిందని, త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే పాఠశాలకు సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్ ను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ రవిందర్ గౌడ్, పరికిరాల వాసు, అంబటి రాయస్వామి, కాంగ్రెస్ ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్య రాజు, బోరిగం స్వామి, మంతుర్తి రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

